శ్రీ [illegible]

[illegible]

విజ్ఞాపన.



ఉ॥. బాలుఁడనేను పద్యములఁ బాగుగఁజెప్పఁగనేర దీనిలోఁ।
చేలకొలందిగాఁగల గఁ షత్వపుదోషము లెన్ననేర్చియా।
నాలవపాదమందుఁగలఁ నాసము బాగుగజూచి లోనన౯ఁ
పాలన జేయవేఁడెదనుఁ భక్తులనెల్లను నామనంబునన్॥

అస్కా,
గంజాంజిల్లా,
20-10-15.

ఇట్లు
భక్తవిధేయుడు,
వ॥ సీ॥ రామచంద్రమూర్తి







ఓం

శ్రీసీతారామ పరబ్రహ్మణేనమః

శ్రీ రాఘవమాల.



౧॥ శ్రీసీతాసతితోడ డంబమున యా♦ సింహాసమధ్యంబునన్।
ఆసీనుండవుగాగ యెల్లమునులున్♦ యత్యాసతో నీపయిన్।
ఆశీర్వాదములెల్ల జల్లగ నహో♦ ధ్యాసట్టగంబేలుయో।
యీశాక్లేశము బాపు నామవిని ని♦ న్నేగొల్తునో రాఘవా॥ 1

ఉ। శ్రీకరుణా తరంగ బుధ• సేవిత తారక రామనామక।
పాతకలమూన నీదు పద• భక్తుని జేయగ వేడుచుంటి సీ।
రాకకళంగ నాతరమ• రమ్యవిభూషణ రామచంద్ర సీ।
లోకమునందు సన్ను నొక• లోకునిగా మదినెంచు రాఘవా।

ఉ। పావనగ పీఠదంబులను• పుష్పలమాలల చంపకంబులన్।
• అందముగాను శాఖలపు• లాదిగగల్గు సమస్త వృక్షముల్।
ఇంచుమను బొంద జేసి మిము• నెమ్మది నామది బూజ జేతు నా।
ముందరసిల్పి సన్నసల• మోదముతో దుత పొందు రాఘవా।

ఉ॥ ఎందరు భక్తశేఖరులు• యెందరు దాసులు వారలెందరో।
పొందుగ నీపదంబులను• పూని నుతించి హార్ది[illegible]ులై।
అందరిలోన నన్ను నొక• దాసుని జేసి మదీయ[illegible]।
బొందుగ నాలకించి నను• బ్రోచి [illegible] నీవు రాఘవా॥ 4

ఉ॥ తప్పుల నెన్నజేయు యుల• దానవనాథులు మొందరెందరో।
ఒప్పుగ నీపదంబులకు• [illegible]హరు జేయగ [illegible] యా।
తప్పులరద్దు జేసి ఘను• దర్పమెలర్పగ గాచినట్టి రో।
వొప్పులకుప్ప నీకు మది• [illegible]హరు జేసెద నేలు రాఘవా॥ 5

ఉ॥ తారకరామనామమును • తప్పక నెప్పుడు భక్తితోడుత౯।
గోరి భజించువారలకు • గాన్పెదనంటివి యెల్లసంపదల్।
తారకనామమున్ మదిని • దప్పక నెప్పుడు గోరుచుంటినో।
తారకరామనాయని • తామసమున్ విడనాడు రాఘవా॥ 6

ఉ॥ రామరమాభిరామ రఘు • రామసురాంతక పూతనామ నీ
నామము విన్నఁ గుల్లిల • సత్యము జేసెదరయ్యా, గాన నీ।
నామము యింత జేయఁగల • నాఘనముదానయి యుండిభూమిలో।
పామర మానవోత్తముల • పావనులన్ • దగజేయు రాఘవా॥ 7

ఉ॥ రాముడు రక్షకుండు రఘు॰ రాముడు భక్తపరాయణుండు శ్రీ)
రాములనమ్మినారు యిల॰ రాములపాటికి వచ్చువారలా।
రాములుగాక వేరొక ప॰ రాత్పరుడుండునె భక్తకోటులా।
రాముల పాదపద్మములు॰ రాజిలనమ్మినవారె రాఘవా॥ 8

ఉ॥ అన్యులనమ్మలేను మది॰ నన్యనువెన్నడు నెంచలేదు నీ।
వన్యథచింత జేయకను॰ యాదరణంబున నన్ను నేలవా?
మాన్యధనుండవంచు ఎడ॰ మానక నీపదసేవజేయునన్।
యన్యులలోనఁ జేర్చకను॰ సైన్యముజేయుము నీలొ రాఘవా॥ 9

ఉ॥ వేదములుద్ధరించి యల◆ వేల్పుల నందరగాచినట్టి నీ।
పాదము లోకసారి మను◆ ఫాలమునందున నాటజేసినన్।
నాదర మొప్ప నీభువిని◆ హాయిగనుండగ జేయుమయ్యనన్।
గాథలదోయకయ్య మది◆ గాసిలజేయకుమయ్య రాఘవా॥ 10
ఉ॥ చిన్నతనంబునందె మన◆ సెంతయొ భీతిని బొందజేయుచున్।
మిన్నను మన్ననొక్క తఱి◆ మీటగ గల్గుబలంబుతోడ వా।
యున్నలమిన్న తాటకిని◆ యాగనెపంబున గాధిపుత్రుతో।
క్రన్నన వేగి జంపి ం ల◆ కష్టముబాపితిగాదె రాఘవా॥ 11

మ॥ ఇనవంశంబున బుట్టినావు యిలలో • యిందీవరాక్షుండవై।
ఘనబాహాబలమొప్ప రాజులనిలన్ • కాఠిన్యమున్ బూని దా।
వనమధ్యంబున జంపుభార్గవుని కో • పాటోపమున్ బూని నీ
వనఘా! పీచమడంచినావు ననుగా • పాడంగదే రాఘవా॥ 12

చ। జనకుడుగోర నీవు యల • జానకితోడుత కానకేగి యా।
దనుజుల రూపుమాపి యల • తాపసులందరు మోదమందగా।
వనమున సంచరించుతరి • వాఱల నేవిధంబులన్ నతుల్।
మనమున జేయునట్టి నినుః • మానక నామది గొల్తు రాఘవా॥ 13

ఉ। వాలినిజంపినావిల న॰ పారయుశంబును బొందినావు యా।
వాలముగల్గువారలచే॰ వాడలవారలు మెచ్చఘోరమౌ।
యాలమునందు దేవతుల॰ యార్తులబాపగ వారివైరులన్।
గూలగజేసినావు నిను॰ గోరితి నేలుమునన్ను రాఘవా। 14

ఉ। వారధిదాటి లంక నని॰ యాదరణంబునజొచ్చి లంకిణిన్।
• వీరరసంబుతోడ భువి॰ వీరులు మెచ్చగ వీచడంచి యా।
కారముగప్పివచ్చి యతి॰ గారమునొప్పగ రాక్షసేంద్రులన్।
పోరునగెల్చు పావనుని। పూజ్యుని జేసితిగాదె రాఘవా। 15

ఉ। రావణ కుంభకర్ణ యుల◆ రాక్షసవీరుల ద్రుంచువేళ నీ।
భావమెఱింగినట్టి యుల◆ పావని చేష్టలు జూచిజూచి నీ।
భావమునందు వానిపయి◆ బర్వగ జేయు దయారసంబుతో।
గావగదయ్య నన్ను నిక◆ గాచుటదప్పదు నీకు రాఘవా॥ 16

ఉ। స్నానము జేయలేను మఱి◆ సంధ్యలగింధ్యల వార్పలేను నే।
మానక నీపదంబు లభి◆ మానము తోడుత గోరుచుంటి నో।
భానుని వంశకోత్తముడ◆ భావమునందున దీని నెంచినన్।
మానక నేలుమయ్య నభి◆ మానము నాపయినుంచి రాఘవా॥ 17

॥ పిన్నలలోన పిన్నవాఁడ• పెద్దలలో నతిపెద్దనాఁడనై।
కన్నులఁజూచువారలకు• కాంతులఁ జూపుచునుండునట్టి శ్రీ।
కన్నను వేఱుదైవమిల• గానను గావున నాదుతప్పులన్।
మన్ననజేసి నన్ను నభి• మానముతా నిలనేలు రాఘవా॥ 18
॥ జననము బొందినాను భువి• జాలఁగఁజేసితి పాపకర్మముల్।
•మనమున నెంచలేను నిను• మానకచేసితి నింద్యకృత్యముల్।
ధనమునకాసజేసి భువి• ధర్మపుమార్గము దప్పినాను శ్రీ।
మనమున నీటి నెంచక భి• మానముతో నను నేలు రాఘవా 19

చ॥ భువిని జనించుమానవులు• భూసురులైనఁ గొనిపదంబు నన్।
ప్రవిమల భక్తి శోభితను• గాంచగ నేర్చినవారలైకదా।
రవికులతిలక మీ పదముల• రాజసమొప్పగ నట్టివారలై।
కవినతగావలేదె మును• గాచుట భారమా నన్ను రామనా॥ 20

ఉ॥ పావన రామనామమును• పాడిన బల్కిన వారికెల్లెడన్।
నావను సర్వేష్టములు• నాదరమొప్పగ దాటజేయు యో।
పావననామ! రామ! యిల• భక్తులపాలిటి పెన్నిధానమా।
గావగదయ్య నన్ను, నిను• గాంచెడుభాగ్యము నిమ్ము రాఘవా 21

మున్నొకనాఁడు నీవు యడఁగి మోదముతోఁ జూత లక్ష్మిఁ జెంగటన్।
మన్ననఁగాంచుచుండ నట మానముతోఁ జూత నన్ను నావు మో।
హన్నగశాయి! యో పతిత పావన! కేశవ యంచు బిల్వఁగా। 22
క్రన్నన నేఁ యరాకరిని నాచితి యంచును వింటిరా హరీ॥
। అంబుజనాభ పుత్రుకును నాకవిభుండును వాయు దేవుఁడున్।
తుంబురు నారదాదులును దుఃఖములెన్ని కొంగొంచి నీ మహా।
దంబుల జేరి వేడఁగను దానవనాధు హిరణ్యకశ్యపున్। 23
కంబమునందు బుట్టి యిలఁ కష్టము బాపితి చంపి రాఁ హరీ॥

ఉ॥ మానవగోచరాత నది• మానము పీడితివు దా ధరించినన్।
మేనున భస్మమున్ బూడిగి• మిక్కిలి ముక్కును బాదిగించినన్
కానన మందు దానధిక• కష్టములన్నియు నోర్చియుండినన్।
కానగలా డెనిన్ను మది• కల్మషమున్ విడకున్న రాఘవా॥ 24
ఉ. పొందుగ నీ పదంబులను• బొందగ గోరి ధరాతలంబులో।
ఎందరొ మానవోత్తములు• చెందము మిక్కిలి హర్షమొందగా।
ముందుగ నిన్ను గొల్చి మఱి• మోదముతో డుత సర్వకార్యము।
అందముగా నొనర్తురని• యందఱు జెప్పగ వింటి రాఘవా 25

ఉ. దేవమదీయమానసము• దేవరపాదని నుండనన్నగా।
భావము నందు నీమపదపద్మము లెప్పుడు నిల్పుచున్నగా।
గావగదయ్య నన్ను నిల• గాచెడువారలు లేరు వేరెవో।
పావనరామచంద్ర! మది• బాపుము పాపపుటూహ రాఘవా 26
శా. భూరిసుసత్యంబున దృష్టినిల్పియిలలో• భూదేవతానీకముల్।
భామామాయలలోన జిక్కకమతిన్• భావంబునందొప్పగా
శ్రీమా దేశములెల్ల నల్పి జగదా• శ్రీరుండ వౌనిన్నులో
నామోదంబున గాంచుచుందుముగదా• నారాయణా! శ్రీ. నా. 27

ఉ॥ ఎవ్వఁడు పుట్టజేయును జ-గ, మెవ్వఁడు దానిల గిట్టజేయునో,
ఎవ్వఁడు సర్వజీవు లెడ, నేకముగాఁబున సంచరించునో,
యెవ్వఁడు లోకజాలముల, మెప్పుల నేకము గొందుచుండునో,
సర్వభువర్వకాలముల, నామది గొల్చెద నయ్య రాఘవా॥ 28
చ॥ అనువుల యందు శీతకర, సంతరమాను మహాజలంబునన్,
దనరగ నేకరూపమున, దానయి యుండియు మానసంబునన్,
అనయము రాజశేఖరుఁడు నా మము చెప్పుడు భక్తిశాలినై,
మనమున గొల్చువారలకు, మానక దక్కనివాఁ రాఘవా॥ 29

ఉ. ఎక్కడి వానరోత్తములు◆ యెక్కడి వారధి నీవు వారిపై
నెక్కడ లేని మక్కువను◆ నేర్పుగ జూపితిగాదె నీవు నే
నిక్కముగాను నామదిని◆ నీదు పదంబులె నమ్మితయ్య నన్
మక్కువ నేలకున్న మఱి◆ మార్గము నాకిల లేదు రాఘవా॥ 30


ఉ॥ క్షీరసముద్రమందు యుల◆ శేషుని పాన్పున బవ్వళించ నౌ
యారయముల్ నీ పాదముల◆ సాదరణంబున లక్ష్మి యొత్తగా
గారముతో నపారమగు◆ కాంతుల నెల్లను బర్వజేసి ఘా
భారము నెల్ల బాపునిను◆ భావమునందున గొల్తు రాఘవా॥ 31

ఉ. ఎందఱు తల్లులైరొ మఱి • యెందఱు తండ్రులునైరొ పుట్టగన్।
యెందఱు యన్నలైరొ మఱి • యెందఱు తమ్ములు యక్క చెల్లెలున్
యెందఱునైరొ యీభువిని • యెందఱు భార్యల బెండ్లియాడితో
బొందునగజీవిగాననిక • బుట్టకమాన్పుము నాకు రాఘవా। 32

మేలువ.

ఉ. భూమినిబుట్టినట్టి యల • భూసురులందఱు నిన్ను రాముగా।
కామితసౌఖ్యదాయివిగ • గర్వముతోడతఁగొల్తురయ్య నే

నేమియు జేయఁజాలఁడిక నన్నుఁ గో నిను గాంచు భాగ్యమో,
తామిత రామచంద్ర నను గాచుట భారము నీది రాఘవా ॥



[illegible]

10520